


గాంధి, గౌతముడు పుట్టిన పుణ్య భూమి భారత భూమిలో ఒకానొక సంధ్యా సమయంలో బుట్టలో కోడి దాని కొడుకు పుంజు హాయిగా పడుకున్నాయి. అది అన్ని సౌకర్యాలున్న అరంతస్తుల బంగళా. అందులో వుండేవాళ్ళు ఆ బంగళా హోదాకు తగ్గ వాళ్ళే. బంగళాలో ఎయిర్ కూల్డు గదిలో ముసలి కోడి దాని కొడుకు పుంజును బుట్టలో పెట్టారు. తల్లి కోడి ఈకలన్నీ వూడి పండ్లూడి నెత్తి నెరిసిన ముసలమ్మలా వుంది. దాని కొడుకు ఎర్రగా బుర్రగా బంగారం పూయబడినట్లు ముద్దుపెట్టుకునేట్లుంది పుంజు. దానికి "కొక్కొరోకో" అని కూసే వయసొచ్చింది. దాని జుట్టు ఎర్రగా రక్తం పూసినట్లుంది. దాని గోళ్ళు పులి గోళ్ళలా వున్నాయి.

యజమాని ఆ పుంజును 'జిమ్మి' అని కుక్కను 'జాకీ' అని ముద్దుగా పిలుస్తాడు చేతితో గింజలు పట్టుకుని వేస్తూ అది తింటుంటే పడుచు పెళ్ళాన్ని చూసినట్లు చూస్తూ, ఆనందిస్తూ ఈజీ ఛైర్ లో పడుకుంటాడు. ఆ యజమాని తనను అంత గారాబంగా ఎందుకు సాకుతున్నాడో ఆ పుంజుకు ఎంత ఆలోచించినా బోధపళ్లేదు.

"అమ్మా" అంది బుట్టలోని పుంజు.

"ఊఁ" అంది ముసలి కోడి.

"ఈ యజమాని ఎంత మంచివాడమ్మా".

"ఊఁ"

"మనకు హాయిగా తిండి పెడుతున్నాడు"

"ఊఁ"

"మనకు తిండి లేకపోతే అంగడినుండి మంచి మంచి పదార్థాలు తెచ్చిపెడుతున్నాడుగదూ?"

"ఊఁ"

"మనకు రోగాలు రాకుండా ఇంజక్షను

చేయిస్తున్నాడు. మనమంటే యెంతో ప్రేమ?"

"ఊఁ" దాని అమాయకత్వానికి నవ్వు కుంది.

"మనకు వేడి చేస్తుందని ఎయిర్ కూల్డు గదిలో పెట్టారుగదూ."

"ఊఁ"

"ఈ యింటి మనుష్యు లెంతమంచి వాళ్ళమ్మా?"

"ఊఁ" బాధగా మూల్గింది ముసలికోడి.

"వీళ్ళింటికి ఈ రోజు బంధువు లొచ్చారుగదా?"

"ఊఁ"

"వాళ్లు మనకేసి ఎంత ఆపేక్షగా చూస్తు న్నారు!"

"ఊఁ"

"లోకంలో మనుష్యులంతా యింత మంచివాళ్ళేనా?"

"ఊఁ"

"ఉహూఁ నువుచెప్పవు అన్నిటికి ఊ అని నన్ను విసిగిస్తావు. వీళ్ళు మన కెందుకు తిండి పెడుతున్నారో నే చెప్పనా" అంది జుట్టు నిక్కబొడిచి సర్వం తెలిసిన దానిలా పుంజు.

"నేను వేకువజామునే లేచి కూత కూస్తాను. వీళ్ళందరిని మేలుకొలుపుతా. వీళ్ల యింట్లో పురుగు పుట్రా లేకుండా మనం శుభ్రంచేస్తున్నాం. నువ్వు గుడ్లు పెడ్తున్నావు.అందుకే వాళ్ళు మనకు తిండి పెట్టేది" పుంజు గర్వంగా అంది. దాని అమాయకత్వానికి ముసలికోడి నవ్వు కుంది.

"ఓసి పిచ్చి మొద్దూ నువ్వు కూత కూయగానే వేకువ జామునేలేచి పొలాలకు వెళ్ళే రైతు లెవరు లేరిక్కడ, ఈయన పెద్ద కంట్రాక్టరు. లక్షలున్నవాడు. మనం వాళ్ళ నిద్రపాడుచేస్తున్నామని విసుగుకుం టున్నారు. వాళ్ళు ఏ టైముకు లేవాలంటే ఆటైముకు గణగణా మ్రోగే అలారం టైం పీసు లున్నాయి."

"మనం వాళ్ళయింట్లోతినడానికి పురుగు ల్లేవు. చెదల్లేవు. ఇవి మట్టిగొట్టిన గోడలు గావు. సున్నం, సిమెంట్, నాపరాళ్ళతో ధగధగ మెరిసిపోతున్నాయి. మనం పెంట లేసి యిల్లుపాడుచేస్తున్నామని పనిమనిషి ఒక్కటే విసుక్కుంటుంది."

తల్లి సమాధానం విన్న పుంజుకు ఏమీ బోధపడలేదు.

'మరి మనకు వీళ్ళు తిండెందుకు పెడు తున్నట్టు' తొలిసారి ఓటెయ్యబోయేవాడు అడిగినట్లుందా ప్రశ్న.

"ఏమో" తల్లి ముక్తసరిగా సమాధానం చెప్పింది.

'రేపే నిన్ను వాళ్లు బలిచేసి ముక్కలు ముక్కలుచేసి నములుతారని చెబితే తన బిడ్డ ఎంత బాధపడిపోతుందో? కనీసం ఈ ఒక్క రాత్రైనా హాయిగా వుండనివ్వమని తల్లి కోడి మనస్సులో బాధపడింది.

చనిపోయేముందు రోగి నాడిని చూసిన డాక్టర్ "ఫర్వాలేదు" అన్నట్లుందా కోడి ఆలోచన

"అమ్మా! ఏడుస్తున్నావెందుకమ్మా?" తల్లి కన్నీళ్ళను చూచి, పుంజు అడిగింది.

"ఏం లేదు".

"నీ కడుపున నేనొక్కదాన్నేనా పుట్టింది. నాతోబుట్టువులు లేరా?"

"ఉహూఁ"

"నీవెప్పుడూ యింతే"

ఈ మనుషులు చాలా దయగలవారు గనుకనే తమకుతిండిహాయిగా పెడుతున్నా రని పడుకుంది పుంజు. తన బిడ్డ తెల్లవారితే బలైపోతుందన్న బాధతో కుమిలి కుమిలి సొక్కి నిద్రించింది తల్లికోడి.

రెండవ రోజు డిన్నర్ టేబిల్ దగ్గర రావ్, బాబ్జి యిద్దరు కూర్చున్నారు. కోడి పలావ్ తింటూ అడిగాడు బాబ్జి.

"బలే బాగుందోయి కోడంటే యిలా వుండాలి, యెంత మెత్తగా మెదుకుతుందో చూడు" కోడికాలు నోట్లో పెట్టుకుని నంజు కుంటూ అన్నాడు.

"మరే మనుకున్నావోయి. యిది బజారు సరుకు కాదు ప్రత్యేకంగా యింట్లో పెంచిన పుంజుది. దీని సంతతంతా యింతే ననుకో. తిన్నవాళ్ళు నన్ను మరిచిపోయినా రుచిని మాత్రం మరిచిపోరుగా" గర్వంగా చూస్తూ అన్నాడు రావు.

ఆ రోజు ఆ పుంజు పలావ్ ఆరగించిన బాబ్జి అనే యింజినీరు, రావుగారికి అరవై వేల పెండింగ్ బిల్ పాస్‌చేసి మరీ పోయాడు. ఆ రోజంతా ఆ ముసలి కోడి తన కొడుకును బలిగొన్నందుకు, పద్మ వ్యూహంలో చనిపోయిన అభిమన్యుని కొరకు ఏడ్చిన సుభద్రలా ఏడ్చింది. తన ముందే తన సంతతంతా బలయిపోవడం దాన్ని కలచివేసింది. తన గుడ్లు తిని "బేవ్"మని త్రేన్చే యజమాని బొర్రను చూస్తే దానికి అసహ్యమేసింది—ఆ రోజంతా ఆలోచించి ఓ నిర్ణయానికొచ్చింది.


# అఖిల భారత పాప్యులారిటీ పోటీ

78 మొత్తముగల నమూనా. ఎంట్రీ ఫీజు లేదు—మీరు బహుమతి గెలుపొందగలరు.

| | | | |
|---|---|---|---|
| 16 | 19 | 22 | 21 |
| 23 | 20 | 17 | 18 |
| 25 | 26 | 15 | 12 |
| 14 | 13 | 24 | 27 |

మొదటి బహుమతి : ఒక స్కూటరు వెస్పా లేక ఆల్విన్ రిఫ్రిజరేటరు. లేక టెలివిజన్ పెట్టె. రెండవ బహుమతి : ఒక టేపురికార్డరు లేక ఆటోమాటిక్ కెమెరా. మూడవ బహుమతి (100) తోయో జపాను మోడల్ 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టరు ధర : రు. 275/– లో సగం ధర.

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

ప్రతి కుటుంబమునకు కావలసిన జీవిత కాలపు బహుమతి.

మీరు చేయవలసినది ?

13 (పదమూడు) నుంచి 28 (ఇరువది ఎనిమిది) వరకుగల అంకెలను పై ఖాళీగడులలో నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటు కూడినా మొత్తం 82 (ఎనభైరెండు) వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించి పూరించవలయును. ఎంట్రీలకు సాదా కాగితము ఉపయోగించాలి.

ఆఖరి పోస్టింగ్ తేది : 29–5–74 ఫలితం తేదీ : 31–5–74

పోటీకి నిబంధనలు : (1) ప్రమోటర్ల తీర్మానము న్యాయమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయంలో ఇది ఒక ముఖ్యమైన షరతు. (2) ఎంట్రీల యొక్క సక్రమమును అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. (3) నగదుగా ఏ బహుమతి ఇవ్వబడదు. (4) మొదటి బహుమతి : (1) అఫిషియల్ సొల్యూషన్‌తో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (5) రెండవ బహుమతి : (1) పై మూడు అడ్డగడులు సమానంగా ఉన్నదానికి ఇవ్వబడును. (6) మూడవ బహుమతి : (100) మా అఫిషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసతోనైనా, సంఖ్యతోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (7) గెలుపొందినవారు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజీ, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు చెల్లించవలయును. (8) ఫలితముల కొరకు 45 పైసల స్టాంపులు పంపాలి. (9) కటింగ్ లేక నిబంధనల కాపీని భవిష్యత్తులో ఉపయోగార్థం ఉంచుకోండి.

DIRECTOR CONTEST DEPARTMENT

**GLOBAL AGENCIES (WAJ-82) P.o. Box No-1109, DELHI-6**

"ఎవరైనా పేదవాళ్ళింటికెళ్ళి గుడ్లు పెడితే? వాళ్ళు గుడ్లమ్ముకుని హాయిగా బ్రతుకుతారు. బ్రతికినంతకాలం తనను బంగారంలా చూసుకుంటారు" అనుకుంది కోడి.

తనకింత మంచి ఆలోచన వచ్చినందుకు తెగ మురిసింది. ఆ సాయంత్రమే ప్రక్క వీధిలోని ఓ పూరిపాకలో దూరింది. ఆపాక వాళ్లు తమ యింటికి ఎవరిదో కోడి వచ్చిందని చూసి తెగసంతోషించారు. పెందలకడేలేచి దాన్ని కోసివండమని ఆగుడిసె యజమాని భార్యతో చెప్పాడు, దాన్ని బుట్టలో వేసి వాళ్లు పడుకున్నారు. కోడి గుండె గుభిల్లుమంది.

రేపుదాన్ని ఎలా తినాలా? అని ఆలోచిస్తూ వాళ్ళు నిద్రల్లోకి ఒరిగారు. కోడి కూసే సమయానికి, ఆ రోజంతా అన్నంలేక నకనకలాడే ప్రేగులతో ఓ పిల్లి కోడివున్న బుట్టను సమీపించింది. అందులో కోడి వుందని తెలిసి తెగ మురిసింది. అది తనకు బ్రహ్మదేవుని వరమే ననుకుంది. ఒకే సారి తినడమా? సగం తిని రేపటికి దాచుకుందామా? అన్న ఆలోచనతో బుట్టను కాలితో లేపింది ఇదే అదననుకుని కోడి గుడిసె బయటకు దుర్రుమంది. గుడిసె యజమాని లేచాడు. పిల్లి, కోడి రెండూ పారిపోయాయి. పిల్లి చేసిన మేలుకు కోడి మనస్సులో కృతజ్ఞతలు చెప్పుకుంది. తన ప్రాణాన్ని కాపాడేందుకు పిల్లిని బ్రహ్మ పంపిన వరమే అనుకుంది. కోడి తను చనిపోతే పిల్లికి ఆహారం కావాలనుకుంది. చనిపోయే ముందు నేత్రదానం చేసే మనుష్యుల్లా. ఆ గుడిసెలోని మనుష్యులకన్నా తన బంగళా యజమానే నయమనుకుంటూ, తెల్లవారుతుండగా బంగళా చేరింది ముసలికోడి.

రావు టీ త్రాగుతున్నాడు.

"ఒసేయ్ కాంతం" భార్యను పిలిచాడు.

పనిమనిషికి డికాక్షన్‌లో ఉడుకునీళ్ళు కలుపుతున్న కాంతం కప్పుతో సహా బయటకొచ్చింది.

చూశావటే మన కోడి రాత్రి మసలనెంత విసిగించిందో."

దాన్ని చూసి ఆమె విస్తుపోయింది. పోయిన వస్తువు దొరికినట్లు చూసింది.

"చూడు కాంతం. ఈ కోడి తిరగమరిగింది. రాత్రి ఎవడో బుద్ధిమంతుడు వదిలిపెట్టాడు. ఇంకొకడైతే పులుసు పెట్టేరును. గుడ్లా పెట్టడంలేదు. ఇక ఇది పిల్లలు చేయదు. మొద్దులా పూరిపోతోంది. ఆ ఏ. ఇ. గాడు కోడిసలావని నా ప్రాణం తీసేస్తున్నాడు. ఈరోజు సాయంకాలం దాని పని చేసేయి."

"అలాగే'' అని కాంతం వంటింట్లోకి పోయింది.

"ఇంతేలే ఈ మనుష్యులంతా" అనుకుంది కోడి. ★

క్రొత్తగా పుట్టే ప్రతి శిశువూ దేవుడు ఆశాజీవి అని నిరూపిస్తుంది.

— టాగూర్

* * *

త్రోవను నడుస్తూంటే బాట ఇరువైపులా తలలెత్తే అద్భుతమైన పువ్వులను కోసి ఒడిలో దాచుకోవాలని అడుగడుగునా ఆగిపోకూడదు. మనము నడుస్తూనే ఉండాలి: మనము నడిచిన కొలదీ పూస్తునే ఉంటాయి పువ్వులు !!

— టాగూర్